# వృత్తుల పట్ల అభిరుచి ఉండాలి

- చదువుతోనే ఉజ్వల భవిత
- కలెక్టర్ చంద్ర శేఖర్




నల్గొండ టౌన్, అక్షిత న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు.

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత మిగతా.. 3లో




www.aakshitha.com

People's voice

అక్షిత


జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

ఆదివారం మే 17, 2026


- సిండికేటు డాన్ గోప (రీ) పా (టి) శాసనం!
- 'నరసింహా' .. 'సు(రా) షుడు' అమలు
- బెల్ట్ షాపుల దందాకు .... ఆబ్కారి అధికారుల "మామూళ్ల" రక్షణ కవచం








## పాల్వంచలో
# 'సిండికేట్' రాజ్యం

భద్రాద్రి కొత్తగూడెం/అక్షిత బ్యూరో: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతంలో మద్యం సిండికేట్ ఆగడాలు హద్దులు దాటుతున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సింది పోయి, సిండికేట్ ఆజ్ఞలకు తలొగ్గుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "నరసింహా ... సు(రా)సుడు అమలు చేస్తారు." ఈ ప్రాంతంలో మద్యం అక్రమ దందాకు నిలువుటద్దంగా మారింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక (గ్రో)పరి(పా)టి మద్యం సిండికేట్ డాన్ అండదండలు ఉన్నాయన్నది బహిరంగ రహస్యం. మిగతా.. 2లో

## పేదలకు
# కార్పొరేట్ వైద్యం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: పేద, మధ్యతరగతి ప్రజలు చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రభుత్వ వైద్యశాలల్లోనే అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ప్రభుత్వంచర్యలు తీసుకుంటోందని పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కొల్లాపూర్ ఏరియా మిగతా.. 2లో






## అలసత్వం
# ప్రదర్శించొద్దు

- మిల్లుల వద్ద 12 గంటల్లోపు అన్ లోడింగ్ పూర్తవ్వాలి
- రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశాలు

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి: జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగ వంతం చేసి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అధికారులను ఆదే శించారు. శనివారం జిల్లా,డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులతో ధాన్యం సేకరణపై వెబెక్ష్ వీడియో కాన్ఫరెన్స్ మిగతా.. 2లో

## పొర్లుదండాల యాత్రైనా
# ప్రజలు నమ్మరు

- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, అక్షిత న్యూస్: అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బిఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు చేసిన దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, నేడు విలేకరుల సమావేశం నిర్వహించిన మహబూబ్ నగర్, దేవరకద్ర, వనపర్తి, నాగర్ కర్నూల్ తదితర పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ

ఎద్దైనా అకేషన్ లో బిఆర్ఎస్ నాయకులు కలుసుకున్నప్పుడు సరదాగా ఓ ప్రెస్ మీట్ పెడతారు. నిన్నటి సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఇరిగేషన్, వరి కొనుగోళ్లు, జిల్లాకు ముఖ్యమంత్రి ఏమి



చేశారంటూ మాట్లాడారు. బిఆర్ఎస్ నాయ కులు పదే, పదే మాట్లాడుతున్న పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు బీజమే వేసిందే కాంగ్రెస్ పార్టీ. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం జూరాల సోర్స్ గా, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు రూపకల్పన చేసింది. మిగతా.. 2లో

# పాల్వంచలో 'సిండికేట్' రాజ్యం

మొదటి పేజీ తరువాయి..

### 'నేనే రాజు.. నేనే మంత్రి'

పాల్వంచ, పెద్దమగుడి, ములకలపల్లి మండలాలను తన గుప్పిట్లోకి తీసుకున్న ఈ సిండికేట్, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సొంత చట్టాలను అమలు చేస్తోంది. ఊరు, వాడ అనే తేడా లేకుండా బెల్ట్ షాపులను విస్తరించి, మద్యం ఏరులై పారేలా చేస్తోంది. అడ్డుకోవాల్సిన యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో సిండికేట్ నిర్వాహకులు 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

### స్టిక్కర్ ఉంటేనే విక్రయం.. ఎంఆర్పీకి మంగళం!

నిబంధనల ప్రకారం ఎంఆర్పీ ధరకు మద్యం విక్రయించాలి. కానీ ఇక్కడ సిండికేట్ బెల్ట్ షాపు లతో కూమ్మక్కు అయి ఒక్కో బాటిల్‌పై అదనంగా రూ. 60 వసూలు చేస్తూ సామాన్యులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

వైన్ షాపులు, బార్ల నుండి సరఫరా అయ్యే బాటిళ్లకు ప్రత్యేక 'స్టిక్కర్లు' ఉంటేనే గ్రామాల్లో విక్రయించేలా నిబంధన పెట్టారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలలు, గుడులు, ఆసుపత్రుల పరిసరాల్లో కూడా మద్యం ఏరులై పారుతోంది.

### నెల వారి మామూళ్లకు దాసోహం అయిన ఆబ్కారి శాఖ?

ఈ అక్రమ దందా ఇంత బహిరంగంగా సాగుతున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నకు 'మామూళ్లు' అనే సమాధానం వినిపిస్తోంది. అధికారుల నెలవారీ వేతనాల కంటే ఈ మామూళ్ల ద్వారా వచ్చే ఆదాయమే పదిరెట్లు ఎక్కువగా ఉండటంతో, వారు సిండికేట్‌కు రక్షణ కవచంగా మారుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అప్పుడప్పుడు నామమాత్రపు దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, అసలు సూత్రధారులను మాత్రం టచ్ చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

### ఏసీబీ రంగంలోకి దిగాల్సిందే!

ఈ వ్యవస్థీకృత నేరాన్ని అరికట్టాలంటే కేవలం ఆబ్కారి శాఖపై ఆధారపడటం వృథా అని, అవినీతి నిరోధక శాఖ (ACB) తక్షణమే రంగంలోకి దిగాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. మద్యం సిండికేట్ వెనుక ఉన్న రాజకీయ, అధికారిక శక్తులపై సమగ్ర విచారణ జరిపించి, ప్రజల జేబులకు గండి కొడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలని పాల్వంచ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. యువత వ్యసనాల బారిన పడి నిర్వీర్యం కాకముందే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పేదలకు కార్పొరేట్ వైద్యం

మొదటి పేజీ తరువాయి..

ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన, రోగులకు అందుతున్న సేవలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరిస్తూ, ఆసుపత్రికి నేటి నుంచే 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి ప్రకటించారు. ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ దవాఖానాల్లోనే అన్ని వసతులు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. రూపాయి ఖర్చు లేకుండా ఆధునిక వైద్య సేవలు, పరీక్షలు, నాణ్యమైన మందులు ఉచితంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొల్లాపూర్ ఏరియా ఆసుపత్రిలో త్వరలోనే పూర్తిస్థాయి సేవలను మరింత విస్తృతం చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ అంతరాయం కారణంగా డయాలసిస్ రోగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేయించినట్లు మంత్రి వెల్లడించారు.

నేటి నుంచి ఎలాంటి బ్రేక్ లేకుండా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. దీనివల్ల రోగులకు సకాలంలో, సురక్షితంగా వైద్యం అందుతుందన్నారు. అలాగే డయాలసిస్ కేంద్రంలో అదనపు బెడ్లు, ఏసీల ఏర్పాటుతో పాటు రోగుల కోసం ప్రత్యేకంగా మరో అంబులెన్స్‌ను కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. గత 2018 సంవత్సరంలో రూ.22 కోట్ల వ్యయంతో మంజూరైన 100 పడకల నూతన ఆసుపత్రి భవన పనులు పూర్తయ్యాయని, త్వరలోనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా చేతుల మీదుగా దీనిని ప్రారంభించనున్నట్లు మంత్రి జూపల్లి తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రోగుల సౌకర్యార్థం ఆసుపత్రి వద్ద రూ.5 లక్షల వ్యయంతో నూతన బస్ షెల్టర్ నిర్మిస్తున్నామని, స్థానిక ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని నిరం తరం పర్యవేక్షిస్తూ రోగులకు అండగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# పొర్లుదండాల యాత్రైనా ప్రజలు నమ్మరు

మొదటి పేజీ తరువాయి..

జూన్ , 2015 నాడు పాలమూరు ప్రాజెక్టుకు జూరాల సోర్స్ ను మార్చి, శ్రీశైలం సోర్స్ కరెక్ట్ అని బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 105 తీసుకువచ్చింది.

పాలమూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి కరివేన వద్ద పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ శంకుస్థాపన చేశారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును మూడు సంవత్సరాలలో పూర్తి చేసి, జిల్లా ప్రజలకు నీరు అందిస్తామని కేసీఆర్ తెలియ చేస్తూ, ఇక్కడ ఒక గెస్ట్ హౌస్ కట్టించండి, ఇక్కడ కుర్చీ వేసుకుని ప్రాజెక్ట్ పూర్తి చేయిస్తానని ప్రకటించారు. 2023 నవంబర్ నాటికి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, ఆ సమయంలో ఒక్క నాడు కూడా కేసీఆర్ పాలమూరు రంగారెడ్డి పై రివ్యూ నిర్వహించలేదు.

జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏ ఒక్క రోజు కెసిఆర్ ను అడగలేదు, కేసీఆర్ పై ఒత్తిడి చేయలేదు. 2016 లో ప్రారంభించిన కాళేశ్వరం, ఒక సంవత్సర కాలం 2017 లోనే ప్రాజెక్టు సంబంధించి డి.పి.ఆర్ తో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అనుమతులు తీసుకువచ్చి, బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించింది, నిర్మించిన కొద్ది రోజులకే ప్రాజెక్టు కూలిపోయింది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభించింది 2015లో, దాని డిపిఆర్ ను సెప్టెంబర్ 2022 నాడు సమర్పించింది, అట్టి డిపిఆర్ ను సెంట్రల్ వాటర్ కమిషన్ తిరస్కరించింది.

మూడేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న బిఆర్ఎస్ పాలకులు 7 ఏండ్ల అనంతరం డిపిఆర్ సమర్పించారు, ఇక్కడే అర్థం చేసుకోవచ్చు, జిల్లాకు చెందిన మంత్రుల, ఎమ్మెల్యేల అసమర్ధతను.

90% పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేశామని, అవాస్తవాలకు తెర లేపారు. బిఆర్ఎస్ నాయకులు.

33,500 కోట్ల రూపాయల అంచనాలతో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించారు, 55,500 కోట్ల రూపాయల అంచనాలతో డిపిఆర్ సమర్పించారు.

డిపిఆర్ సమర్పించే నాటికి, ప్రాజెక్ట్ పై బిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది 27 వేల కోట్లు మాత్రమే.

ప్రాజెక్ట్ పై 27 వేల కోట్లు ఖర్చు చేసి, 90 శాతం పనులు ఎలా పూర్తి చేశారో బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలి.

2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ 11 రోజుల ముందు ఆఘామేఘాల మీద, ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, నార్లపూర్ వద్ద కెసిఆర్ గారు ఒక మోటర్ ఆన్ చేస్తే, కేసీఆర్ తిరిగి పాలమూరు నుండి పట్నం వచ్చే లోపు మోటార్ ఆగిపోయింది.

చరిత్రలో ఎక్కడ లేని విధంగా, మెయిన్ కెనాల్ లకు భూసేకరణ చేయకుండా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాలువల నిర్మాణం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఎకరా భూమి కూడా సేకరించలే.

బిఆర్ఎస్ ప్రభుత్వం 2015 సంవత్సరం లోనే కాలువలకు భూసేకరణ చేసి ఉంటే, తక్కువ ఖర్చులో భూసేకరణ జరిగి ఉండేది. ప్రస్తుతం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే 86000 వేల కోట్ల రూపాయల అంచనా ఉంది.

అయినా మా ప్రభుత్వం వెనకడుగు వేయకుండా, ఎన్నోసార్లు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు మరియు ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డిపై రివ్యూ సమావేశాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రాజెక్టుపై 7,000 కోట్లు ఖర్చు చేశాం. బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేస్తాం అనడం చూస్తుంటే, 1000 ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లు అనిపిస్తుంది. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరును పడావు పెట్టి, యుద్ధ ప్రాతిపదికన కాళేశ్వరాన్ని పూర్తి చేస్తుంటే, పాలమూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులు పాలమూరు - రంగారెడ్డిని పూర్తి చేయమని కనీసం ఒత్తిడి చేసిన పాపాన పోలేదు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ పై, ముఖ్యమంత్రిపై బురద జల్లి అధికారంలోకి వస్తామని బిఆర్ఎస్ నాయకులు కలలు కంటున్నారు.

మీరు వచ్చేది లేదు, 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి ఉంటుంది.

పాలమూరుకు ముఖ్యమంత్రి ఏం చేశారు అంటున్నారు... అడిగిందే తడువుగా పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి పాలమూరుకు ట్రిబుల్ ఐటీ, లా కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్ ఇచ్చారు, అదేవిధంగా పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు మంజూరు చేశారు.

ముఖ్యమంత్రి విద్యా, వైద్యం, ఇరిగేషన్ లపై దృష్టి పెట్టి, జిల్లాకు అత్యధికంగా నిధులు కేటాయించారు.

మీరు పాదయాత్ర చేసిన, పొర్లు దండాలు పెట్టిన మిమ్మల్ని ప్రజలు నమ్మే ప్రసక్తే లేదు.

మీరు చేసిన మోసాలను ప్రజలు మర్చిపోలేదు, మొన్న జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మీకు గుణపాఠం చెప్పారు, భవిష్యత్తులో కూడా మీకు గుణపాఠం తప్పదు.

మేము మీలా పదేళ్లు అధికారంలో లేము, మేము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల నాలుగు నెలలే అవుతుంది, అభివృద్ధికి అడ్డుపడకండి, అభివృద్ధికి సహకరించండి.

పాలమూరు జిల్లాలో జరిగిన రైతు పండుగలో, మంత్రులందరి సమక్షంలోనే పాలమూరు జిల్లాకు సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ధైర్యంగా తెలియజేసి, ఆ దిశగా అడుగులు వేస్తూ, జిల్లా అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు.

జిల్లా ఎమ్మెల్యేలందరం వరి కొనుగోళ్ల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నాం, రెగ్యులర్‌గా కొనుగోలులపై సమీక్షలు చేస్తూ, అధికారులకు ఆదేశాలిస్తూ రైతులకు అండగా ఉంటున్నాం.

పాలమూరు అభివృద్ధికి, పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడుతుంటే, విమర్శించడం సరైనది కాదు, మీ పంథా మార్చుకోండి, పాలమూరు అభివృద్ధికి మీ సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తాం.

# అలసత్వం ప్రదర్శించొద్దు

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు.

కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రస్తుతం అనుకున్న స్థాయిలో ధాన్యం సేకరణ జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రారంభంలో రోజుకు 5 వేల నుండి 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపిన ఆయన ఇకపై ఆ వేగాన్ని పెంచి రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని, ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సమయానికి లారీలు రావడం లేదని,వచ్చిన లారీలను కూడా సెంటర్ ఇంచార్జ్ లు కొన్ని నిర్దిష్ట మిల్లులకు మాత్రమే ఎక్కువగా పంపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల మిల్లుల వద్ద లారీలు గంటల తరబడి నిలిచిపోతున్నాయన్నారు.

మండల తహశీల్దార్లు ప్రత్యేక బాధ్యత తీసుకొని,మిల్లుల వద్ద ఎక్కువ లారీలు నిలిచిపోయిన చోట త్వరితగతిన అన్ లోడింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలి. అదే విధంగా మిల్లుకు చేరుకున్న లారీలు 12 గంటల లోపు అన్ లోడింగ్ పూర్తి చేయాలని,ఒకవేళ 12 గంటల లోపు అన్ లోడింగ్ ప్రారంభం కాకపోతే,వెంటనే ఆ లారీలను ప్రత్యామ్నాయ అన్ లోడింగ్ పాయింట్లకు మళ్లించాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి లారీలో ధాన్యం లోడింగ్ పూర్తి చేసి,3 గంటల లోపు మిల్లుకు తరలించాలన్నారు.ఏ మిల్లుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి,ఎంత అన్ లోడింగ్ జరిగింది అనే రిపోర్టుతో పాటు, కొనుగోలు కేంద్రాలకు ఎన్ని లారీలు వస్తున్నాయనే పూర్తి వివరాలను రోజువారీగా ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.

కొన్ని ప్రాంతాలలో హమాలీల కొరత ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, దాన్యం లోడింగ్, అన్ లోడింగ్ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు మూడు షిఫ్టులలో హమాలీలు పనిచేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే లేదా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎస్ఓ మోహన్ బాబు,డిసిఓ ప్రవీణ్ కుమార్, డిఎం సివిల్ సప్లయస్ శ్రీధర్ రెడ్డి, డిఎంఓ నాగేశ్వర శర్మ, ఎఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
ఆదివారం మే 17, 2026

# కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలి

### సిపిఎం డిమాండ్

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**
కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొత్తకోటలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మొండి వైఖరి నశించాలని పేద ప్రజల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం జలగాటం ఆడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్లపై వేయి రూపాయలు పెంచి నెలరోజుల్లోపే తాజాగా పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నాయని విమర్శించారు. ధరల పెరుగుదల ఆపాలని ప్రజలపై భారం మోపడం మానుకోవాలని హెచ్చరించారు. మోడీ దేశ ప్రజల కోసం పెట్రోల్ డీజిల్ పై ధరలు పెంచి బంపర్ ఆఫర్ ఇచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జి భాస్కరు, నెల్లూరు కురుమన్న, బాబు, శివన్న, అశోక్, యాదయ్య, బాబేలు, కురుమన్న, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అవసరానికి మించి యూరియా వాడకుడదు

### కీటక విభాగ ప్రధాన శాస్త్రవేత డాక్టర్ పద్మశ్రీ ఆగ్రోనమీ

### పాలెం రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** రైతులు అవసరానికి మించి యూరియా వాడకుడదని, కీటక విభాగ ప్రధాన శాస్త్రవేత డాక్టర్ పద్మశ్రీ ఆగ్రోనమీ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం రైతువేదిక లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



కీటక విభాగ ప్రధాన శాస్త్రవేత డాక్టర్ పద్మశ్రీ ఆగ్రోనమీ, విభాగ శాస్త్రవేత డాక్టర్ శోభా రాణి మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ లు హాజరయ్యారు. దీని ద్వారా రైతులకు కలిగించే అవగాహన అంశాల గురించి డాక్టర్ పద్మశ్రీ మాట్లాడుతూ యూరియా వినియోగ తగ్గింపు రైతులు అవసరానికి మించి యూరియా వాడకుండా, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన పొందుతారు. దీంతో ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వ్యవసాయ రసాయనాల సముచిత వినియోగం పెస్టిసైడ్స్, ఫంగిసైడ్స్ వంటి రసాయనాలను సరైన మోతాదులో, సరైన సమయంలో వాడడం నేర్చుకుంటారని తెలిపారు. ఇది పంటల నాణ్యతను పెంచుతుంది సాగు ఖర్చును తగ్గిస్తుందన్నారు. మండల వ్యవసాయ అధికారి జాస్మిన్ మాట్లాడుతూ పంట వైవిధ్యం

ఒకే పంటపై ఆధారపడకుండా, వివిధ పంటలను సాగు చేయడం ద్వారా రైతులకు ఆదాయం స్థిరంగా ఉంటుందని తెలిపారు. మార్కెట్ ఆధారిత వరి రకాలు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకోవడం. దీని ద్వారా రైతులు మెరుగైన ధర పొందగలుగుతారని అన్నారు. డాక్టర్ శోభా రాథోడ్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం రసాయనాల వినియోగం తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల పంటల నాణ్యత, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు స్పందన, హరిత, నిర్వీన్ గ్రామ సర్పంచి రామకృష్ణ , ఉపసర్పంచ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 68.50 కోట్లతో 65 కిలోమీటర్ల మేర 19 బీ.టి రోడ్లు మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మక్తల్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యం

### తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ,పశుసంవర్ధక, క్రీడలు, డెయిరీ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి




**మక్తల్, అక్షిత ప్రతినిధి:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మక్తల్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వందల కోట్ల నిధులు తీసుకువచ్చి,నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నామని రాష్ట్ర పాడి పశుసంవర్ధక క్రీడా డెయిరీ మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు.శుక్రవారం నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో భాగంగా మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం కు ఒక్క రోజు లోనే 68.50 కోట్ల రూపాయలతో 65 కిలోమీటర్ల మేర 19 రోడ్ల ను మంజూరు చేసుకున్నామని మంత్రి తెలిపారు.భూత్పూర్ నుంచి కాట్రేపల్లి వరకు 3.5కోట్లు,వానయకుంట,దాసర్ దొడ్డి లకు 5 కోట్లు,దండు నుంచి కేశవ నగర్ వరకు 2.5 కోట్లు,అడవి సత్యారం నుంచి పెగడబండ వరకు 4 కోట్లు,అయినాపూర్ నుంచి సుకూర్ లింగంపల్లి వరకు 4 కోట్లు,పెద్ద పొర్ల నుంచి చిన్న పొర్ల వరకు 4 కోట్లు,ఉట్కూరు మండలంలోని వల్లంపల్లి కి 4 కోట్లు,నాగిరెడ్డి పల్లి నుంచి ఉంద్యాల వరకు 3 కోట్లు,అమరచింత నుంచి మూలమళ్ల వరకు 2.5 కోట్లు,తిప్పడంపల్లి నుంచి అప్పరాల బ్రిడ్జి వరకు 2 కోట్లు,ముష్టిపల్లి నుంచి అనుగొండ వరకు 3 కోట్లు,సోమేశ్వర బండ నుంచి మల్లేపల్లి వరకు కోటి,అమ్మపల్లి నుంచి పర్మన్ దొడ్డి వరకు 3 కోట్లు,అడవి ఖానాపూర్ కు 3 కోట్లు,లంకాల నుంచి ఉంద్యాల వరకు 7 కోట్లు,ధర్మాపూర్ నుంచి చంద్రగడ్ వరకు 3 కోట్లు,రేచింతల నుంచి శాఖాపూర్ వరకు 4 కోట్లు,దమగ్నపూర్ మీదుగా చిత్తనూర్ వరకు 6 కోట్లు,కొత్తపల్లి నుంచి పెద్ద కడుమూర్ వరకు 4 కోట్లు, మొత్తం 19 రోడ్లు,68 కోట్ల 50 లక్షల రూపాయలతో మంజూరు చేసుకున్నామని,ఇది ఒక రికార్డు అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.దీంతో పాటు ఇప్పటికే ఆత్మకూరు గద్వాల మధ్య బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, కొత్తగా కొల్పూర్ కొర్తికుండ వద్ద మినీ జురాల డ్యామ్ కమ్ బ్రిడ్జి దాదాపు 800 కోట్లతో కర్నాటక తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు గా అతి త్వరలో పట్టాలెక్కనుందని చెప్పారు.హిందూపూర్ వద్ద థర్మల్ పవర్ స్టేషన్ కు సైతం త్వరలో గ్రీన్ సిగ్నల్ రానుందని చెప్పారు.ఇక ఉమ్మడి రాష్ట్రంలో వెటర్నరీ ట్రేయినింగ్ సెంటర్ అనంతపురంలో ఉండేదని,తెలంగాణలో లేకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి,మక్తల్ కు రాష్ట్ర స్థాయి వెటర్నరీ ట్రేయినింగ్ సెంటర్ ను గోలపల్లి శివారులో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మినీ స్టేడియం,డిగ్రీ కాలేజ్,సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు,కోర్టులకు సైతం శాశ్వత భవనాలు మంజూరు చేసుకున్నామని చెప్పారు.20 కోట్లతో చిట్యాల వాగు బ్రిడ్జి పనులు ప్రారంభించామని,మంథన్ గోడ్,గోలపల్లి,శ్రీపురం బ్రిడ్జి లు కూడా పనులు ప్రారంభించామని అన్నారు.నారాయణపేట వరకు నాలుగు లైన్ల రోడ్డు కు త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.నర్వకు నవోదయ స్కూల్ కోసం ప్రయత్నిస్తున్నామని,220 కేవీ సబ్ స్టేషన్ మక్తల్‌కు దాదాపు మంజూరు చేసుకున్నామని, గోలపల్లి శివారులో భారీ స్థాయిలో గ్రౌండ్ ను ఏర్పాటు చేసుకుందామని మంత్రి అన్నారు.

దసరాకి 150 పడకల ఆసుపత్రి అందుబాటులోకి రాబోతుందని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్,కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్,కట్టా సురేష్ గుప్తా,రవికుమార్, గాయత్రి అనిల్,రాజప్ప గౌడ్,చెన్నయ్య సాగర్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తుల పట్ల అభిరుచి ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు. అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతో పాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని ,ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# వరంగల్ తూర్పులో వినూత్న నిరసన

### వాహనదారులకు ఉచితంగా పెట్రోల్ పోసిన మాజీ ఎమ్మెల్యే నరేందర్

**కాశీబుగ్గ, అక్షిత న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వరంగల్ నగరంలో వినూత్న నిరసన వ్యక్తమైంది. పెరుగుతున్న ఇంధన ధరలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడుతున్న భారాన్ని నిరసిస్తూ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నరేందర్ నేతృత్వంలో ఒక వినూత్న ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు.




**స్వయంగా పెట్రోల్ పోసి నిరసన..**

వరంగల్‌లోని కాశీబుగ్గ పెట్రోల్ బంక్‌లో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ స్వయంగా పాల్గొన్నారు. బంక్‌కు వచ్చే ద్విచక్ర వాహనదారుల కష్టాలను అడిగి తెలుసుకున్న ఆయన, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా వాహనదారులకు తానే స్వయంగా పెట్రోల్ పోసి నిరసన తెలియజేశారు. ఇంధన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

### సామాన్యుడిపై మోయలేని భారం

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిత్యావసర ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ చార్జీలు నింగిని తాకుతుండటంతో సామాన్య ప్రజలు బండి బయటకు తీయాలంటేనే భయపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నా, ఇక్కడ మాత్రం పన్నుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షాన తమ పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఈ వినూత్న నిరసనను చూసేందుకు పెట్రోల్ బంక్ వద్ద స్థానికులు, వాహనదారులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కుందారపు రాజేందర్, తునికి రమేష్ బాబు, పోలేపాక ప్రశాంత్ , కొడారి రవి, రాచర్ల రాము, విజయ్, మనోహర్, భయ్యా స్వామి, ముష్క ప్రమీల, నూనె లీలావతి, పప్పుల మంజుల, గన్నారపు కుమార్ పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## భైంసాలో ప్రీ-ఎస్ఐఆర్ స్పెషల్ డ్రైవ్‌పై
# సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ సమీక్ష

**ఓటర్ల మ్యాపింగ్ త్వరితగతిన**
**పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**- ప్రజలు ముందస్తుగా వివరాలు నమోదు చేసుకోవాలని సూచన**

**నిర్మల్,అక్షిత బ్యూరో:** ప్రీ-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా భైంసా పట్టణంలో మే 13 నుంచి 16, 2026 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌ను భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా భైంసా మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, బూత్ లెవెల్ అధికారులతో సమావేశమై డ్రైవ్ పురోగతి, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ, కుటుంబ వివరాల నమోదుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు భైంసా పట్టణ పరిధిలో ప్రీ-ఎస్ఐఆర్ మ్యాపింగ్ 60 నుంచి 70 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఓటరును చేరుకుని వివరాలు సేకరించే ప్రక్రియను మరింత వేగవంతంగా, పారదర్శకంగా చేపట్టాలని బూత్ లెవెల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, 2002 ఓటరు జాబితాలో నమోదైన కుటుంబ సభ్యులతో తమ వివరాలను తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోవాలని సూచించారు. ముందస్తుగా మ్యాపింగ్ పూర్తి చేసుకోకపోతే జూన్ నెలలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రతి ఓటరు తమకు సంబంధించిన అవసరమైన పత్రాలతో బూత్ లెవెల్ అధికారులను సంప్రదించి మ్యాపింగ్ పూర్తి చేసుకుని ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని కోరారు.

అలాగే జూన్ నెల నుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న ఎస్ఐఆర్ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భైంసా తహసీల్దార్ శశిభూషణ్, రూరల్ ఆర్ఐ దత్తు, భైంసా ఎంపీడీవోతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# వర్కింగ్ జర్నలిస్టుల అభ్యున్నతికి అండగా ఉంటా..

**హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు**
**ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధి చేకూర్చే కృషి చేస్తా..**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహా సభలో**
**పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కాజీపేట్, అక్షిత న్యూస్:** హనుమకొండ జిల్లా వర్కింగ్ జర్నలిస్టులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మహా సభకు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమైందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి దిశానిర్దేశం చేసే బాధ్యతజర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు. కష్ట నష్టాలను ఎదుర్కొంటూ ప్రజల కోసం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హనుమకొండ జిల్లా జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్ తదితర అంశాల్లో తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అనంతరం జిల్లా నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి, జర్నలిస్టుల పట్ల చూపుతున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు.

అంతక ముందు విధి నిర్వహణలో పలు కారణాల చేత మృతి చెందిన జర్నలిస్టుల మౌనం వహిస్తూ సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు

**కరీంనగర్ అక్షిత బ్యూరో:**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అడిచెర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అడిచెర్ల రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ బేరర్ గా అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర



రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డిలతో పాటు తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులకు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలకు అందరికీ అడిచెర్ల రాజు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం , ఓబీసీ మోర్చా బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# పెంచిన ధరలు సామాన్య ప్రజలపై భారం

**సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని,ప్రధాన మంత్రి నరేంద్ర



మోడీకి కార్పొరేట్ల పై ఉన్న ప్రేమ పేద ప్రజలపై లేదని సీపీఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఆరోపించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక కమాన్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు.ధరల పెరగడం మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని, వాటితో పాటు అన్ని రంగాలపై ప్రభావం పడి పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయే అవకాశాలు ఉన్నాయని,ప్రజలపై భారం వేయడానికి పూనుకున్న కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,టేకు మల్ల సమ్మయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,కొట్టె అంజలి,బామండ్ల పెల్లి యుగేందర్,బూడిద సదాశివ,నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం,బాకం ఆంజనేయులు, చెంచల మురళి,నూనావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంలో
# పశువులకు మేత అందచేత

**జగిత్యాల, అక్షితబ్యూరో:** జగిత్యాల రూరల్ మండలం లోని తాటిపల్లి సురభి గోశాలలో గోవుల గ్రాసం, గడ్డి, తవుడు, మేత అవసరం దృష్ట్యా జగిత్యాల పట్టణములోని కొందరు వాస్తవ్యులు పశు గ్రాసం అందచేత అనే కార్యక్రమాన్ని చేపట్టారు. జగిత్యాల వాస్తవ్యులైన ఊటూరి అశోక్ కుమార్, తాటికొండ శ్రీనివాస్, బొసెట్టి లవ కుమార్, ప్రతినెల అమావాస్య రోజున కొందరి వద్ద 100 చొప్పున జమ చేసి గోవులకు గ్రాసం ఇవ్వడానికి నిశ్చయించారు. 2026 మే 16 శనివారం రోజున వీరు విరాళాల ద్వారా పోగు చేసిన 14 వేల రూపాయల విలువ గల తవుడు, పెసర పొట్టు, మంచి మేత సురభి గోశాలకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ పాలేపు చంద్ర శేఖర శర్మ పాల్గొని గోమాత బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని, గోవు బాధ పడితే




దేశం కష్టాల పాలవుతుందని, గోవులను రక్షించుకునే బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. గోవు యొక్క ప్రత్యేకతను, వాటికి సమర్పించే, ఆహారం, గురించి వివరించారు. గోమాత బాధ పడకుండా, గోవులు ఆకలితో అలమటించకుండా కాపాడవలసిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు డాక్టర్ తురగ రాజిరెడ్డి, కార్యదర్శి బందారు కమలాకర్ రావు, కోశాధికారి జలగం జలంధర్ రావు, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఊటూరి అశోక్ బాబు, భాశెట్టి లవకుమార్, తాటికొండ శ్రీనివాస్, ఊటూరి ఓంకార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వచ్చిన అతిథులందరికీ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# మిషన్‌మోడ్‌లో ధాన్యం సేకరణ

**దొడ్డు రకం ధాన్యం బాయిల్డ్ మిల్లర్‌లు దిగుమతి చేసుకోవాలి**

**రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ**

**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** జిల్లాలో బాయిల్డ్ రైస్ మిల్లర్‌లు వారికి కేటాయించిన దొడ్డు రకం ధాన్యం సేకరణకు సహకరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ కోరారు.

.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్. ఐ.సి.కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్‌లు,పౌర సరఫరాల శాఖ డి.టి.లు,లారీ కాంట్రాక్టర్‌లతో ధాన్యం సేకరణపై సమావేశం నిర్వహించి సమీక్షించారు. ప్రస్తుతం ధాన్యం సేకరణ పీక్‌లో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్



మోడ్‌లో ధాన్యం సేకరణ చేయాలని ఆదేశాలు జారీ చేశారని, అందుకనుగుణంగా మే నెలాఖరులోగా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో 75 రైస్ మిల్లర్‌లు ధాన్యం సేకరణలో పాల్గొంటున్నారని,ఇందులో 60 రా రైస్ మిల్లర్ లు,15 బాయిల్డ్ రైస్ మిల్లర్ లు ఉన్నారని తెలిపారు. ముఖ్యంగా దొడ్డు రకం ధాన్యం సేకరణ బాయిల్డ్ మిల్లర్ లు మిల్లింగ్ సామర్థ్యం మేరకు కేటాయించిన ధాన్యం జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు మిల్లు వద్ద హమాలీ లు సంఖ్య పెంచుకోవాలని ఆన్ లోడింగ్ త్వరగా వీలు అవుతుందని తెలిపారు. లారీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్‌లు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు చేయాలని అన్నారు.ధాన్యం సేకరణ వేగవంతం చేయుటకు,రవాణా సమస్య లేకుండా ట్రాన్స్పోర్ట్, పోలీస్ శాఖ సహకారం తో రోడ్డుపై లారీలు,ట్రాక్టర్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం సేకరణ కొనుగోలు కేంద్రాల్లో ట్రాన్స్పోర్ట్ శాఖ ఏర్పాటు చేసిన లారీ లు ప్రత్యేక వరసలో ఏర్పాటు చేసి ధాన్యం ఆన్‌లోడింగ్ చేసుకోవాలని సూచించారు.పౌర సం ఫరాల డి.టి.లు మిల్లులలో ఆన్ లోడింగ్ మానిటర్ చేయాలని సూచిం చారు. డి.సి.ఆర్.బి.డి.ఎస్.పి రమణా రెడ్డి, సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్,మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆరాధనతో

# పట్టణం సుభిక్షం

**సామూహిక కార్మికుల పండగలలో పాలుపంచుకుంటే ఆత్మసంతృప్తి**

**మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:** వనపర్తి పట్టణ తోపుడు బండ్ల సంఘం ప్రతి ఏటా నిర్వహించే కోట మైసమ్మ పండుగకు అనవాయితీ ప్రకారం మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి 10వేల ఆర్థిక సహకారం జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ ద్వారా అందజేశారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి



కార్మికులతో ఫోన్‌లో మాట్లాడుతూ గ్రామ దేవతల్ని ప్రతి సంవత్సరం ఆరాధించడం వల్ల కార్మిక కుటుంబాలతో పాటు పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉంటారని అభిప్రాయపడ్డారు.

ఈ పండుగలు కార్మికుల మధ్య ఐక్యత,స్నేహభావం పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమములో తోపుడు బండ్ల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగశేషన్న, రాఘవేంద్ర, రాములు, మల్లయ్య కార్మికులు ఉన్నారు.

# పెంచిన పెట్రోల్,డీజిల్,సిఎన్జీ ధరలను తగ్గించాలి

**ప్రజలపై మోదీ ప్రభుత్వ భారాలను వ్యతిరేకించండి..**

**సిపిఎం,సిపిఐ పార్టీల రాస్తారోకో..**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** బిజెపి నేతృత్వంలో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ పై 3-39, డీజిల్ పై 3-27, సిఎన్జి పై 2 రూపాయలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో శనివారం రోజున వలిగొండ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి లు మాట్లాడుతూ బిజెపి నేతృత్వంలో దేశంలో కొనసాగుతున్న కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం పెట్రోల్,డీజిల్, సిఎన్జి,మరియు వంట గ్యాస్‌పై పెంచిన ధరలను ప్రజలందరూ వ్యతిరేకించాలని వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన అనంతరం పెట్రోల్, డీజిల్,ధరల్ని పెంచడం మోడీ ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు నిదర్శనం అన్నారు ఇప్పటికే 14 కిలోల వంట గ్యాస్ పై 60 రూపాయల అదనపు భారం పడుతుందని మరోవైపు ఈ ధరల పెరుగుదల సామాన్యులు నడ్డి విరిచే విధంగా ఉందన్నారు.ఈ ధరల పెరుగుదల వల్ల ద్రవయోల్బణం పెరిగి ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు దీని ద్వారా ప్రజల యొక్క జీవనంపై తీవ్రమైన పరిణామాలను చూపుతుందన్నారు దేశంలో నాయకత్వ సంక్షోభానికి దూర దృష్టి లోపానికి ఈ ధరల పెరుగుదలనే నిదర్శనమని వెంటనే ప్రజలపై భారాలుపడే ఈ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు ప్రజలందరూ ఈ ధరల పెరుగుదలను వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, సిపిఐ పట్టణ కార్యదర్శి సల్వాద్రి రవీందర్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు,సిపిఎం,సిపిఐ పట్టణ నాయకులు శీలం ఇందిర, కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య,చొప్పరి వెంకటేశం, మైసోల్ల నరేందర్,యాదయ్య, గుండెగాని నాగరాజు, ఎల్లంకి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబాయ్ పోలీసుల అదుపులో జగిత్యాల జిల్లా వాసి

**ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఎయిర్‌పోర్ట్‌లో నిలిపివేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు**

**జగిత్యాల అక్షితబ్యూరో:** జిల్లాలోని ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన కట్టు తిరుపతి ని ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఎయిర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ అధికారులు 'ఎగ్జిట్ క్లియరెన్స్' నిరాకరించి పోలీసులకు అప్పగించిన సంఘటన ఎప్రిల్ 12న జరిగింది. జీవనోపాధి కోసం జనవరి 10న దుబాయికి చేరుకున్న తిరుపతికి యాజమాన్యం జీతం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడంతో... కంపెనీ నుండి వెళ్ళిపోయి ఇతర చోట్ల పని కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. కాగా యజమాని అతన్ని పరారైన కార్మికుడు (ఖల్లివెల్లి) గా ప్రభుత్వం వద్ద నమోదు చేసినట్లు సమాచారం. ఇతని స్వగ్రామం ఎండపెల్లి మండలం చర్లపల్లి, కాగా అత్తవారి ఊరు రాజారంలో నివసిస్తున్నాడు.

తిరుపతికి, ప్రభుత్వం పక్షాన న్యాయవాదిని సమకూర్చి 'న్యాయ సహాయం' (లీగల్ ఎయిడ్,) అందించి, విడుదల చేయించి స్వదేశానికి తెప్పించాలని అతని భార్య రజిత హైదరాబాద్ బేగంపేట లోని స్టేట్ లెవల్ 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల పేరిట వినతిపత్రం సమర్పించారు. ఆయనపై ఏవో ఆరోపణలు మోపి శిక్ష విధించే అవకాశం ఉందనే భయం ఉంది. కాబట్టి, ఆయన




నిర్బంధానికి గల ఖచ్చితమైన కారణం, ఏవైనా కేసులు, ఆరోపణలు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకొని చెప్పాలని ఆమె కోరారు.

స్పందించిన 'సీఎం ప్రజావాణి' ఇంచార్జి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని జిఏడి ఎన్నారై విభాగం అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ ప్రీతి సువర్చల తదితరులు పాల్గొన్నారు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గల్ఫ్ కార్మిక నాయకుడు అమరగొండ తిరుపతి కోరారు.

# జగిత్యాల జిల్లా సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులు

**- జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్**



**జగిత్యాల అక్షితబ్యూరో:** సీనియర్ సిటిజెన్స్ సమాజ మార్గదర్శకులని జిల్లా సంక్షేమాధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. సంక్షేమాధికారి కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన పుస్తకాలను జిల్లా సంక్షేమాధికారి భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్స్ అయిన తల్లి దండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నిరాధరణకు గురవుతున్న వయో వృద్ధుల కేసుల్లో కౌన్సిలింగ్ చేస్తు పరిష్కరిస్తున్న సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘం ప్రతినిధులను అభినందించారు., సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ డే కేర్ సెంటర్, ప్రభుత్వ వృద్ధాశ్రమం, సఖీ కేంద్రం పరిస్థితులను వివరిస్తూ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ల లో ఆర్డీవోలు వయోధికుల కేసుల పరిష్కారంలో మా అసోసియేషన్ సహకారంతో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.,

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సీ. హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కే. సత్యనారాయణ, ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కండ్లె గంగాధర్, బుగ్గారం అధ్యక్షులు దుబ్బేశం, ప్రతినిధులు బాలయ్య, ఎం. డి. ఎక్బల్, సయ్యద్ యూసుఫ్, కరుణ, ఎఫ్ఆర్.ఓ. కొండయ్య, సూపరింటెండెంట్ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం...

**కమిషనరేట్ పరిధిలో 6 చెక్‌పోస్టుల ఏర్పాటు.**

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు.**

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం.**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్, బజరంగ్ దళ్, గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం





మాట్లాడుతూ, పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా, తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే 'తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం 1977' ప్రకారం చట్టపర మైన కఠిన చర్యలుంటాయని చెప్పారు.రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణా పూర్తిగా నిషేధంలో ఉన్న నేపథ్యంలో పశువుల రవాణాకు సంబంధించి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. రవాణా చేసే పశువులకు సంబంధించి వెటర్నరీ డాక్టర్లు జారీచేసే ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ పత్రాలు తప్పనిసరిగా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు, 52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ముగ్ధంపూర్, చింతకుంట, ఆర్నకొండ,గంగాధర మండలం తుర్కాసినగర్, రేణికుంట, హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు వద్ద ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు.చట్టాన్ని ఉల్లంఘించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని, అందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జన గణన ప్రక్రియలో ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలి

**తొలి దశ జనగణన ప్రక్రియ పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:**

జన గణన ప్రక్రియలో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు.

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో కొనసాగుతున్న తొలి దశ జన గణన ప్రక్రియలో భాగంగా శనివారం పలు డివిజన్లలో



పర్యటించారు. నగరంలోని రాంనగర్, శ్రీహరినగర్ తదితర ప్రాంతాల్లో పలు హౌజ్ లిస్ట్ బ్లాక్ లను కమిషనర్ స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. సంబంధిత బ్లాక్ ల బౌండరీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జన గణన తొలి దశలో చేపడుతున్న హౌజ్ లిస్ట్ బ్లాక్ నెంబరింగ్, మ్యాపింగ్ ప్రక్రియ పై ఎన్యూమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేస్తూ ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ జన గణనలో చేపట్టిన హౌజ్ లిస్ట్ బ్లాక్స్ మ్యాపింగ్, సిఎన్ హౌజ్ నెంబరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జనాభా లెక్కింపులో పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి నివాస గృహాన్ని సర్వే చేసి ఖచ్చితమైన వివరాలను ఎన్యూమరేటర్లు సేకరించాలని ఆదేశించారు. జన గణన ప్రక్రియ విధుల్లో అలసత్వం ప్రదర్శించ కుండా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన 2027 జనాభా లెక్కింపులో ప్రజలు భాగస్వాములు కావాలని వివరాల నమోదు కొసం వచ్చిన ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు సహాకరించి సరైన వివరాలను అందించాలని కోరారు. నగర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు జన గణన సర్వే చాలా ప్రధానమన్నారు. ఎన్యూమరేటర్లు సూపర్ వైజర్లు హౌజ్ లిస్ట్ బ్లాక్స్ వారిగా ప్రతి ఇంటిని సందర్శించి నెంబరింగ్ చేయడంతో పాటు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. హౌజ్ లిస్ట్ బ్లాక్స్ ప్రకారం ప్రతి ఇంటి వివరాలను సేకరించి నమోదు చేయాలన్నారు. సేకరించే వివరాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే స్వీయ గణన చేసుకున్న వారు గణన లెక్కింపు కోసం మీ నివాస గృహాలకు వచ్చిన ఎన్యూమరేటర్లకు ఐడీని చూపించి వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజలు జన గణన ప్రక్రియ వేగవంతం ముగిసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జన గణన ప్రక్రియ నగర అభివృద్ధి ఎంతో ముఖ్యమని ప్రజలు ఈ ప్రక్రియకు సహాకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



## జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిప్నెల్లిలో అవగాహన కార్యక్రమం

**సర్పంచ్ గంగాసాగర శివరాం ఆధ్వర్యంలో పరిశుభ్రత ప్రతిజ్ఞ**

**దివ్యాంగులు, మహిళలు, గ్రామస్థులతో కలిసి డెంగ్యూ నిర్మూలనకు పిలుపు**

**నిర్మల్, అక్షిత బ్యూరో:** జాతీయ వెక్టర్ బోర్న్ డిసీజెస్ కంట్రోల్ కార్యక్రమంలో భాగంగా మే 16న నిర్వహించిన జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని హిప్నెల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డెంగ్యూ, చికున్‌గున్యా వ్యాధులపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు."యూనిట్... యాక్ట్...ఎలిమినేట్" అనే ఈ ఏడాది థీమ్‌కు అనుగుణంగా గ్రామంలో పరిశుభ్రత, దోమల నివారణ, నీటి నిల్వల నిర్మూలన, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గంగాసాగర శివరాం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులు, చిన్నారులు అంటువ్యాధుల బారిన పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వారా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నివారించవచ్చని గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామ ఉప సర్పంచ్ గంగాధర్, కార్యదర్శి దత్తారెడ్డి, వార్డు సభ్యులు సాయినాథ్, చంద్రశేఖర్ పటేల్, పరమేశ్వర్, మాధవరావు, గీతా, మాయావతి, ఏఎన్ఎం ముత్తవ్వ, ఆశా వర్కర్ పుష్పలతతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులందరూ డెంగ్యూ నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేశారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

**గద్వాల,అక్షిత న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో ముడుపుల ఆంజనేయ స్వామి దేవస్థానం నందు అమావాస్య సందర్భంగా 37 వ వార్డు కౌన్సిలర్ చిత్తరి మంజుల రాణి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు... అంతక ముందు, అంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక



పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో కోటేష్,కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, జగదీష్,కమ్మరి సునీత రాము, గువ్వల గోపాల్,మోహన్ యాదవ్,బీచుపల్లి, మోనేష్, తిమ్మప్ప గౌడ్, శ్రీరాములు,పూడూరు రఘు నాయుడు, గొనుపాడు మాలిక్,ముని మౌర్య,గంగాధర్, రవి,నరసింహులు, శ్రీనివాసులు, ఆంజనేయులు, తిమ్మప్ప, వీరేష్, రాము,మరియు పార్టీ నాయకులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి

### కాజిపేట్ సీఐ జే.శ్యామ్ సుందర్

**కాజిపేట్, అక్షిత న్యూస్:** కాజీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జే.శ్యామ్‌సుందర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటువంటి సివిల్ వివాదాలు గానీ, క్రిమినల్ కార్యకలాపాలు గానీ చేయకుండా ఉండాలని కఠినంగా హెచ్చరించారు. భవిష్యత్తులో ఎటువంటి కేసుల్లో పాల్గొన్నట్లు గుర్తించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని వారికి తెలియజేశారు. ప్రజలలో శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని సూచించారు.

## అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో కాంస్య పతకం సాధించిన ఏఎస్సై పల్లి ఉమారాణి

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** అఖిల భారత పోలీస్ క్రీడా పోటీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఏఎస్సై పల్లి ఉమారాణి అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 9 నుండి 13 వరకు జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలలో ఉమారాణి ఉమెన్ డబుల్స్ 50 ఏళ్ళ వయసు విభాగంలో తెలంగాణ పోలీస్ శాఖ తరపున ప్రాతినిధ్యం వహించి, కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్ర పోలీస్ శాఖకు గుర్తింపు తీసుకువచ్చారు. పోటీలు ముగించుకొని నగరానికి చేరుకున్న ఏఎస్సై పల్లి ఉమారాణి శనివారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె సాధించిన కాంస్య పతకాన్ని, సర్టిఫికేట్‌ను సీపీకి చూపించారు. ఉమారాణి



ప్రతిభను సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. 50 ఏళ్ల వయసులోనూ విధి నిర్వహణతో పాటు క్రీడల్లో ఈ స్థాయి ప్రతిభ కనబరచడం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు పాల్గొని ఉమారాణికి అభినందనలు తెలిపారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో అన్నదానం

**మియాపూర్, అక్షిత ప్రతినిధి:** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రజా నాయకులు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో 3వ శనివారం మియాపూర్‌లో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు సేవాభావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పేద మరియు అవసరత ఉన్న



ప్రజలకు అన్నదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నదానం మహాదానం అని అట్టేపల్లి రామప్రభు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ పి టీమ్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.







# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో శనివారం సమగ్ర శిక్ష తెలంగాణ (దివ్యాంగుల ఉపకరణాల సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు సహాయక ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని దివ్యాంగులకు 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎప్పుడూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని, జీవితంలో ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.

దివ్యాంగులకు దేవుడు అసాధారణ ప్రతిభను ప్రసాదించాడని, ఆ ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మనోవికాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత విద్యా సంవత్సరంలో ఆగస్టు నెలలో నిర్వహించిన అసెస్‌మెంట్ క్యాంపులో అర్హులుగా గుర్తించిన 99 మంది దివ్యాంగ విద్యార్థులకు గాను మొత్తం 115 సహాయక ఉపకరణాలను పంపిణీ చేశారు.

ఈ ఉపకరణాలలో బ్రెయిలీ కిట్లు, మొబైల్ ఫోన్లు, వీల్ చెయర్లు, వినికిడి యంత్రాలు ఇతర అవసరమైన ఉపకరణాలు ఉన్నాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, డా. కె.శ్రీనివాస్, డా. సాంబశివరావు మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీక్, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై మోయలేని భారం

### ధరలు తగ్గించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హెచ్చరిక

**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,సిఎన్జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్ లో ఆటోలను తాళ్లతో లాగుతూ



వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధర పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇక్కడ కూడా పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లుగా ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు,గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య,పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్,పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, కుక్కడపు శౌరి,ఎడెల్లి శ్రీకాంత్, రమేష్,కామేష్,గురుస్వామి, పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ,హేమలత,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ పెంచిన ధరలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

**కొల్లాపూర్,అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మే16: సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి నశించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ లోని ధర్నా నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మహిళా సమాఖ్య నాయకురాలు కామ్రేడ్ ఆర్ ఇంది రమ్మ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారు. ఇంతకముందు జరిగి నటువంటి కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారంలో సిలిండర్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువులు ధరలు పెంచబోమని హామీ ఇచ్చారు ఎన్నికలు అయిపోయిన తర్వాత పేద ప్రజలకు నడివిడిస్తున్నారు. డీజిల్ పెట్రోలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువులను పెంచి పేద ప్రజలకు కోలుకోని విధంగా దెబ్బతీస్తుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మొండి వైఖరిని వీడనాడి పెంచినటువంటి ని పెంచినటువంటి వంట గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు లేనియెడల



ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్ పెంట్లవెల్లి మండల సహాయ కార్యదర్శి నిరంజన్ నాయుడు ఏఐటీయూసీ నాయకులు చాపల శేఖర్ కొల్లాపూర్ పట్టణ వ్యవసాయ కార్యదర్శి ఇటికెల కురుమయ్య మల్లచింతపల్లి శాఖ కార్యదర్శి జనగాం శివుడు సింగోటం శాఖ కార్యదర్శి చందు శంకర్ ఆటో యూనియన్ నాయకులు దాసు తిరుపతయ్య బాలయ్య శివ పాల్గొన్నారు.

# భైంసా రాజకీయాల్లో మాటల యుద్ధం

**జాబీర్ అహ్మద్ వ్యాఖ్యలకు ఎమ్మెల్యే రామారావు పటేల్ కౌంటర్**

**అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపాటు**

**- భైంసా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన నేతల విమర్శలు**



**నిర్మల్ అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా భైంసా పట్టణ రాజకీయాల్లో మాటల యుద్ధం మరింత ముదిరింది. మాజీ మున్సిపల్ చైర్మన్ జాబీర్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మీడియా సమావేశం నిర్వహించి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాబీర్ అహ్మద్ దాదాపు 20 సంవత్సరాల పాటు భైంసా మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతూ పట్టణ పరిధిలోనే రాజకీయాలు చేశారని, తాను మాత్రం భైంసా పట్టణంతో పాటు ఏడు మండలాల ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రజాప్రతినిధినని పేర్కొన్నారు. రాజకీయ అనుభవం, ప్రజా మద్దతు పరంగా తనకు టికెట్ ఇప్పించానని చెప్పడం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.

తాను బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ధర్మం, సమాజ సేవను నమ్ముకుని ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని, ఎవరైనా టికెట్ ఇప్పించారని చెప్పడం కేవలం రాజకీయ ప్రచారమేనని విమర్శించారు.

భైంసా మున్సిపాలిటీలో జరిగిన రాజకీయ పరిణామాలు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో జరిగిన పరిణామాలు ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ఎమ్మెల్యే ఓటు ద్వారానే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు గెలుచుకున్న విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. అసత్య ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని జాబీర్ అహ్మద్‌కు ఎమ్మెల్యే సూచించారు. వాస్తవాలు ప్రజల ముందు ఉంచే ధైర్యం ఉంటే నిజం చెప్పాలని సవాల్ విసిరారు. భైంసా పట్టణంలో ఇరువురు నేతల మధ్య కొనసాగుతున్న ఈ రాజకీయ విమర్శలు ప్రస్తుతం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి: సిపిఐ(ఎం)

**- పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్యులపై భారాన్ని మోపి నడ్డి విరుస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్**

**- సిపిఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి చంద్రమౌళి**



**నాంపల్లి, అక్షిత న్యూస్:** మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర సర్కార్ పెట్రోల్ డీజిల్ పై విపరీతంగా ధరలు పెంచుతూ సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా మేము పెట్రోల్ డీజిల్ పై ఎటువంటి ధరలు పెంచమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తూ ఎన్నికలు అయిపోయిన వెంటనే రేట్లు పెంచుతూ మోసం చేస్తున్నారు.

అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినాయి కాబట్టి ఇక్కడ కూడా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి కేంద్ర సర్కార్ అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పైన మూకుమ్మడి దాడి చేసి ఆయిల్ పైన ఆధిపత్యం కోసం ప్రయత్నం చేస్తున్నారు.

భవిష్యత్తులో పెట్రోల్ డీజిల్ సిలిండర్ ధరలు మరింతగా పెంచి ఆయిల్ కంపెనీలకు దోచిపెట్టడానికి ఈ దేశ పాలకవర్గం సిద్ధంగా ఉన్నది. ఈ యొక్క నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మాత్రమే ప్రజలను రక్షిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం,కొమ్ము లక్ష్మయ్య,పల్లెటి వెంకటయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పరిశీలనలో ప్రత్యేక చర్యలు

**స్వచ్ఛమైన ఓటరు జాబితా కోసం జిల్లా యంత్రాంగం**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూలు, అక్షిత ప్రతినిధి:**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా ఎన్నికల అధికారులు డీఈవోస్ ఎన్నికల నమోదు అధికారులు ఈ ఆర్ ఓ ఎస్ తో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఎఎస్ శనివారం హైదరాబాద్‌లోని సీఈఓ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం ఈసీఐ త్వరలో ప్రకటించనున్నందున, మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి పురోగతి సాధించాలని కలెక్టర్లు, డి ఈ వో లను ఆయన ఆదేశించారు.

నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 75 శాతం మ్యాపింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితాల పరిశీలన, బూత్‌ల వారీగా వివరాల సేకరణ, సిబ్బంది సమన్వయం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా స్థాయిలో చేపడుతున్న ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డికు వివరించారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, సర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల




సహకారం ఎంతో అవసరమని, అందుకోసం వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా బూత్ స్థాయి ఏజెంట్ల నియామకంపై పార్టీలకు సూచనలు చేయనున్నట్లు, జిల్లాలో పెరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, సంబంధిత పనిభారాన్ని దృష్టిలో ఉంచుకుని అదనంగా ముగ్గురు సహాయ అధికారులను నియమించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి ని కోరారు. అదనపు అధికారుల నియామకం ద్వారా మ్యాపింగ్, ఓటరు జాబితా పరిశీలన, ఫీల్డ్ స్థాయి పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని తెలిపారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి దశను కచ్చితంగా అమలు చేస్తూ, స్వచ్ఛమైన మరియు నిష్పాక్షిక ఓటర్ జాబితా రూపకల్పనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఆర్డీవోలు సురేష్ బాబు, యాదగిరి, బన్సీలాల్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# రఘునాథ్ యాదవ్ విశిష్ట సేవలు అందించాలి

**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర యాదవ కో–ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన మారబోయిన రఘునాథ్ యాదవ్‌ను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్



యలమంచి ఉదయ్ కిరణ్, సాంబశివరావు, శరత్, రాధాకృష్ణ, ప్రవీణ్, వంశీ, శివ మరియు ఇతర సభ్యులతో కలిసి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రఘునాథ్ యాదవ్ సమాజ సేవలో విశిష్ట సేవలు అందిస్తూ, యాదవ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం గౌరవ సూచకంగా శాలువాతో సన్మానించి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతకు ప్రతీకగా మొక్కలను అందజేశారు.

# భైంసాలో రాజకీయ వేడి...

**ఎమ్మెల్యేపై మాజీ మున్సిపల్ చైర్మన్ జాబీర్ అహ్మద్ సంచలన వ్యాఖ్యలు**

**కోఆప్షన్ ఎన్నికల్లో బీజేపీ కౌన్సిలర్ మద్దతు ఉందన్న జాబీర్**

**మరికొందరు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడి**

**నిర్మల్, అక్షిత బ్యూరో:**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. మాజీ మున్సిపల్ చైర్మన్ జాబీర్ అహ్మద్ శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే కోఆప్షన్ ఎన్నికల నేపథ్యంలో ఒక (బీజేపీ) కౌన్సిలర్ తమకు మద్దతు ప్రకటించారని వెల్లడించారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మరో ముగ్గురు సభ్యులు కూడా తమతో టచ్‌లో ఉన్నారని




పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పవార్ రామారావు పటేల్ తనను సంప్రదించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇప్పించాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి కూడా త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని, ఇటీవల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను కలిసినట్లు తెలిపారు. తాను చేస్తున్న ఆరోపణల్లో నిజం లేకపోతే ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రజల ముందు స్పష్టత ఇవ్వాలని జాబీర్ అహ్మద్ సవాల్ విసిరారు. తన వ్యాఖ్యలు వాస్తవం కాదని భావిస్తే దేవుడి సాక్షిగా ప్రమాణం చేసి చెప్పాలని డిమాండ్ చేశారు.

తాను ఎప్పుడూ విలువలతో కూడిన రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తానని, వ్యక్తిగత విమర్శలు లేదా చిల్లర రాజకీయాలు చేయనని జాబీర్ అహ్మద్ స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలు భైంసా పట్టణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.